

విశాఖ ప్రగతే లక్ష్యంగా..
మన విశాఖ ఆడపడుచు
VOTE FOR EXPERIENCE 2 TERMS MP
డా॥ బొత్స ఝాన్సీ లక్ష్మి
Ph.D in Philosophy, Ph.D in Law
విశాఖ పార్లమెంట్ వై.ఎస్.ఆర్.సి.పి. అభ్యర్థి
ఫ్యాన్
గుర్తుకే మన ఓటు
ఈవీఎంలోని Serial No. 1
ఫ్యాన్ గుర్తు పైన మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించ ప్రార్థన
బ్యాలెట్ నమూనా
క్రమ సంఖ్య | అభ్యర్థి పేరు | అభ్యర్థి ఫొటో | గుర్తు | బటన్
1 బొత్స ఝాన్సీ లక్ష్మి
2
3
4
5
6
7
8
9
10
మన ప్రాంత అవసరాలు తెలిసిన వ్యక్తి.. మన ఆలోచనలతో సారూప్యత ఉన్న మన విశాఖ ఆడపడుచు శ్రీమతి బొత్స ఝాన్సీ
బొబ్బిలి, విజయనగరం ఎంపీగా పనిచేసినప్పుడే విశాఖకు సంబంధించిన 30 అంశాలపై ఆమె పార్లమెంటులో మాట్లాడి మన ప్రాంత ఉన్నతికి కృషి చేశారు.
విశాఖ స్టీల్ ప్లాంటు, విశాఖకు ఐఐఎం, హిందుస్తాన్ షిప్ యార్డు, విశాఖ ఎయిర్ పోర్టు నిర్వహణ, మత్స్యకారులకు గుర్తింపు కార్డులు, విశాఖ రైల్వే స్టేషన్ ఆధునీకరణ వంటి ఎన్నో అంశాల్లో విశాఖకు మంచి జరిగే వరకు ఆమె పట్టు విడవకుండా కృషి చేశారు
ప్రజాసేవ, కుటుంబ బాధ్యత ఉన్నప్పటికీ ఆమె పుస్తకం వీడలేదు. ఉన్నత చదువులపై ఆసక్తితో ఆమె నేటికీ తన విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికే 'ఫిలాసఫీ'లో Ph.D, 'లా'లో Ph.D లు సాధించిన ఆమె ప్రస్తుతం పొలిటికల్ సైన్సులో మరో Ph.D చేస్తున్నారు
సామాన్యులైనా.. సంపన్నులైనా.. కష్టం వస్తే ఆమెకు చెప్పుకునే అవకాశం ఎప్పుడూ ఉంటుంది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే వరకు కృషి చేసే ప్రజా నాయకురాలు మన ఝాన్సీ
విజన్ విశాఖతో మహానగరంగా మన వైజాగ్
12 ఫ్లై ఓవర్ల నిర్మాణం
6 లైన్ల బీచ్ కారిడార్
రూ.2000 కోట్లతో నగరంలో వివిధ రోడ్ల నిర్మాణం
రూ.14వేల కోట్లతో విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్
రూ. 4,700 కోట్లతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం
కనమాం, కోడూరు వద్ద 2 MSME పార్కులు
రూ. 10వేల కోట్లతో NTPC గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు
రూ. 1000 కోట్లతో 24 గంటల మంచి నీటి సరఫరా
రూ. 1700 కోట్లతో మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు.
వై.ఎస్.ఆర్.సి.పి. ఎమ్మెల్యే అభ్యర్థులు
డా॥ బొత్స ఝాన్సీ లక్ష్మి
వై.ఎస్.ఆర్.సి.పి. విశాఖపట్నం ఎం.పి. అభ్యర్థి
పోలింగ్ తేది : 13-05-2024
ఝాన్సమ్మకు ఓటు - అభివృద్ధికి చోటు



గజపతినగరం నియోజకవర్గం ఓటరు మహాశయులకు విజ్ఞప్తి!
బ్యాలెట్ నెం. 3
పోలింగ్ తేది : 13 05-2024 సోమవారం
శ్రీ బెల్లాన చంద్రశేఖర్ గారు
విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి
వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 2024 నవరత్నాలు ప్లస్
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
మన గుర్తు ఫ్యాన్
బ్యాలెట్ నెం. 1
ఇ.వి.ఎం. నమూనా
1.
2.
3.
4.
5.
6.
విజ్ఞులైన గజపతినగరం నియోజకవర్గం ఓటరు మహాశయులారా... వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్నాను. మీ అతి పవిత్రమైన విలువైన ఓటును "ఫ్యాన్" గుర్తుపై వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించగలరని ప్రార్థన
బొత్స అప్పలనరసయ్య
గజపతినగరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి
మీ అతి విలువైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుపై వేసి, వేయించి అఖండమైన మెజార్టీతో గెలిపించ ప్రార్థన

క్లుప్తంగా

ఘనంగా మరిడి మాంబ ఉత్సవం


పూజలందుకుంటున్న మరిడి మాంబ

బొండపల్లి: మండలంలోని కొవ్వాడపేటలో గ్రామ దేవత మరిడి మాంబ ఉత్సవాన్ని గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి, ఆలయ ఆవరణలోని ఘటాలకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు


వాహన తనిఖీలు చేస్తున్న అధికారులు,పోలీసులు

గజపతినగరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎస్.ఎస్.టి బృందం ఇన్‌చార్జి జి.జనార్దనరావు ఆధ్వర్యంలో స్థానిక పీఏసీఎస్ కేంద్రం సమీపంలోని రహదారిపై పోలీసులు ఆదివారం ముమ్మరంగా వాహన తనిఖీలు చేశారు. ఓటర్లకు పంచేందుకు నగదు, మద్యం , అధిక మొత్తంలో వస్తు, సామగ్రిని వాహనాల్లో తరలించే అవకాశం ఉండడంతో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కె.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చినశిర్లాంలో వ్యక్తి హత్య

రేగిడి: మండలంలోని చిన్నశిర్లాం గ్రామంలో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాతత ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. పోలీసులు అందించిన సమాచారం ప్రకారం.. చిన్నశిర్లాం దళితవాడలో నివాసం ఉంటున్న ఉత్తరావల్లి సంగం (65) తన ఇంటి ముందు నిద్రిస్తున్నాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు నిద్రిస్తున్న సంగం గొంతును కత్తితో కోశారు. కొద్దిసేపటికి గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడ్ని రాజాంలోని ఓ ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యలోనే మృతి చెందాడు. ఇతనికి భార్య నక్షత్రమ్మ, కుమారులు కిషోర్, కిరణ్ ఉన్నారు. సంఘటనా స్థలానికి చీపురుపల్లి డీఎస్పీ ఏఎస్ చక్రవర్తి, ఎస్సై ఇ.శ్రీనివాస్ చేరుకుని కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ హత్యకు రాజకీయానికి ఎటువంటి సంబంధం లేదని పోలీసులు వెల్లడించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

సర్వం సిద్ధం

- నేడే సార్వత్రిక ఎన్నికల పోలింగ్
- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం


శృంగవరపుకోట: పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో కూర్చున్న ఎన్నికల సిబ్బంది


చీపురుపల్లిరూరల్: గరివిడిలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద ఎన్నికల సిబ్బంది


గజపతినగరం రూరల్: గజపతినగరంలో పోలింగ్ సామగ్రిని సరి చూసుకుంటన్న సిబ్బంది


చీపురుపల్లి రూరల్: గరివిడిలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి


గజపతినగరం రూరల్: పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు గజపతినగరంలోని పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద సిబ్బంది


బొండపల్లి: బొండపల్లిలోని పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది


గజపతినగరం రూరల్: ఆర్ఓ సూర్యకళతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి


శృంగవరపుకోట: ఎలక్షన్ సిబ్బంది కోసం సిద్ధంగా ఉన్న వాహనాలు

శృంగవరపుకోట: సార్వత్రిక ఎన్నికల సమరం తుది అంకానికి చేరుకుంది. నేడు అభ్యర్థుల భవితవ్యం పోలింగ్ బూత్‌లకు చేరనుంది.ఎన్నికల పోలింగ్ సోమవారం జరగనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని అధికారులు చెబుతున్నారు.ఎస్.కోట నియోజకవర్గంలోని 270 పోలింగ్ బూత్‌లను 34 రూట్లుగా విభజించి, పోలింగ్ సామగ్రిని ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రం నుంచి ఆదివారం పంపిణీ చేశారు. పోలింగ్ సామగ్రితో సిబ్బంది అంతా పోలింగ్ కేంద్రాలకు మధ్యాహ్నం పయనమయ్యారు.

గజపతినగరంలో 254 పోలింగ్ కేంద్రాల్లో...

గజపతినగరం రూరల్: గజపతినగరం నియోజకవర్గంలో 254 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం పోలింగ్ నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. 254 పోలింగ్ కేంద్రాలను 33 రూట్లుగా విభజించారు. నియోజకవర్గ కేంద్రం గజపతినగరంలోని రిటర్నింగ్ కార్యాలయం నుంచి ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ఆదివారం బయలు దేరారు. పోలింగ్ సామగ్రి పంపిణీని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి పరిశీలించారు. పోలింగ్ సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లు చేశామని, బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.ఆర్ఓ సూర్యకళతో మాట్లాడుతూ పోలింగ్‌శాతం గతంలో కంటే మెరుగ్గా ఉండాలని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లన్నీ చేశారా లేదా అని ప్రశ్నించారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ బందోబస్తు పెంచడంతో పాటు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల విధులకు 1,380 మంది సిబ్బందిని అధికారులు కేటాయించారు. నియోజకవర్గంలో 2,21,000 వేలకు పైగా ఓట్లు ఉన్నాయి. కలెక్టర్ వెంట ట్రెనీ కలెక్టర్ త్రివేదినాగ్ ఉన్నారు.

చీపురుపల్లిలో 257 పోలింగ్ కేంద్రాల్లో..

చీపురుపల్లిరూరల్(గరివిడి): చీపురుపల్లి నియోజకవర్గంలో 257 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు చీపురుపల్లి– గరివిడి పట్టణాల మధ్య ఉన్న ఎస్‌డీఎస్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రం నుంచి పోలింగ్ నిర్వహణ సామగ్రిని ఆదివారం పంపిణీ చేశారు. కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సందర్శించి పోలింగ్ సామగ్రి పంపిణీని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి కల్పించిన సౌకార్యాలపై రిటర్నింగ్ అధికారులను ఆరా తీశారు. సిబ్బంది నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సమస్యత్మాక గ్రామాలపై నిఘా

దత్తిరాజేరు: మండల వ్యాప్తంగా 52 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం జరిగే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీఓ చంద్రకుమారి తెలిపారు. పోలిం గ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, సమస్యాత్మక గ్రామాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత ఎన్నిక ల నిర్వహణకు ప్రజలు సహకరించాలని కోరారు.

లక్కవరపుకోట: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలకు ఆది వారం మధ్యాహ్నమే చేరుకున్నారు. ఎల్.కోట మండలంలోని 52 పోలింగ్ బూత్‌ల్లో 40,962 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.కొత్తవలస మండలంలో 57,689 మంది ఓటర్లు ఉన్నారు. వీరు 68 పోలింగ్ బూత్‌ల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో పికెటింగ్

బొండపల్లి: మండలంలోని 28 పంచాయతీల పరిధిలో 52 కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీఓ ఎస్.హరిహర రావు తెలిపారు. ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల కోసం టెంట్లును ఏర్పాటు చేశారు. తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక పోలిస్ పికెటింగ్‌కు ప్రత్యేకంగా అధికారులను కేటాయించామని పేర్కొన్నారు.


లక్కవరపుకోట : శ్రీరాంపురం పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఎన్నికల సిబ్బంది


శృంగవరపుకోట: ఎస్.కోటలో ఈవీఎంలు, వీవీప్యాడ్‌లు మోసుకొస్తున్న సిబ్బంది


గజపతినగరం రూరల్: పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బందిని తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్న ఆర్టీసీ బస్సులు


గజపతినగరం రూరల్: ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్

పీడీఎంఎస్ యాప్‌లో పోలింగ్ శాతం నమోదు

విజయనగరం అర్బన్: సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం సేకరించేందుకు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశాల మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోల్ డే మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే యాప్‌లో పోలింగ్ శాతం నమోదు చేస్తారు. ఆయా పోలింగ్ కేంద్రాల నుంచి పీఓలు, సెక్టార్ అధికారులు ఈ యాప్‌లో పోలింగ్ వివరాలు నమోదు చేస్తారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గాల నుంచి వివరాలు సేకరించేందుకు 35 మంది సచివాలయ సిబ్బందిని నియమించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం డిప్యూటీ ఈఈ బంగారునాయుడు పీడీఎంఎస్ విభాగంలో పోలింగ్ నమోదును పర్యవేక్షిస్తారు.

వివాహిత ఆత్మహత్య

గజపతినగరం రూరల్: మండలంలోని కెంగువ గ్రామం యాతపేటకు చెందిన ఎర్ర చిన్న (33) ఆదివారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు తెలియజేసిన వివరాల ప్రకారం. మృతురాలికి భర్త రాముతో ఎప్పటికప్పుడు తగదాలు జరుగుతుండేవి. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన చిన్న ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.